# తక్షణమే దానం మహాపుణ్యం అనే దాని యొక్క రహస్యం ...... 1-12-83

సర్వ సమర్ధ అవ్యక్త బాప్‌దాదా తన శక్తిశాలి సమర్ధ పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు విధాత, వరదాత బాబా తన నలువైపులా ఉన్న అతి స్నేహి, సేవాధారి పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న సమర్ధ పిల్లలు తమ స్నేహం అనే విశేషత ద్వారా దూరంగా ఉన్నా కానీ సమీపమే స్నేహం యొక్క సంబంధం ద్వారా బుద్ధి యొక్క స్పష్టత మరియు స్వచ్ఛత ద్వారా సమీపంగా, సన్ముఖంగా అనుభవం చేసుకుంటున్నారు. మూడవనేత్రం అంటే దివ్యత ద్వారా వారి నయనాలు బుద్ధి రూపీ టి.వీ. దూరదృశ్యాలు స్పష్టంగా అనుభవం అవుతాయి. ఎలాగైతే ఈ వినాశీ ప్రపంచం యొక్క వినాశీ సాధనం అయిన టీ.విలో విశేష కార్యక్రమాల సమయంలో అందరూ స్విచ్ వేసుకుని కూర్చుంటారు. అలాగే పిల్లలు కూడా విశేష సమయంలో స్మృతి అనే స్విచ్ వేసుకుని కూర్చున్నారు. అందరూ దూరదర్శన్ ద్వారా దూరదృశ్యాలను కూడా సమీపంగా అనుభవం చేసుకునే పిల్లలను బాప్‌దాదా చూసి హర్షిస్తున్నారు. ఒకే సమయంలో రెండు సభలను చూస్తున్నారు.

ఈరోజు విశేషంగా వతనంలో బ్రహ్మాబాబా పిల్లలని స్మృతి చేస్తున్నారు ఎందుకంటే పిల్లలందరూ ఎప్పటి నుండి అయితే బ్రాహ్మణ జీవితంలో నడుస్తున్నారో ఆ బ్రాహ్మణులు సమయానుసారంగా గమ్యం అంటే సంపూర్ణ స్థితి వరకూ ఏ వేగంతో వెళ్తున్నారు అని ఫలితాన్ని చూస్తున్నారు. నడవటం అయితే అందరూ నడుస్తున్నారు. కానీ వేగం ఏమిటి? ఏమి చూశారు? వేగంలో సదా ఒకే తీవ్రవేగం ఉండాలి దానిలో కూడా కొద్దిమందిని చూశారు. బ్రహ్మాబాబా వేగాన్ని చూసి పిల్లలని ప్రశ్నిస్తున్నారు - జ్ఞానసాగరులు అయ్యి అంటే మూడు కాలాలూ తెలిసినవారిగా అయ్యి పురుషార్థం మరియు పరిమాణాన్ని తెలుసుకుని, విధి మరియు సిద్ధిని తెలుసుకుని మరలా సదాకాలిక తీవ్రవేగాన్ని ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నారు. ఏమి జవాబు ఇచ్చి ఉంటారు? కారణం కూడా తెలుసు నివారణకి విధి కూడా తెలుసు అయినా కానీ కారణాన్ని నివారణలోకి మార్చలేకపోతున్నారు.

బాబా నవ్వుతూ బ్రహ్మాబాబాతో అన్నారు - చాలామంది పిల్లలకి ఒక అలవాటు చాలా పాతగా మరియు గట్టిగా అయిపోయింది అది ఏమిటి? ఏమి చేస్తున్నారు. బాబా ప్రత్యక్షఫలాన్ని అంటే తాజాఫలాన్ని తినటానికి ఇస్తున్నారు కానీ అలవాటు వలన కష్టంతో ఆ తాజా ఫలాన్ని కూడా పాడైపోయే వరకూ ఉంచుకుని తింటున్నారు. చేసేస్తాం, అయిపోతుంది. తప్పక అవ్వాల్సిందే, తయారు అవ్వాల్సింది మొదటి నెంబరే, రావటం అయితే మాలలోనే అని ఇలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ వరుస తయారు చేసుకుంటూ, చేసుకుంటూ ప్రత్యక్షఫలాన్ని భవిష్య ఫలంగా తయారు చేసేస్తున్నారు. చేస్తాం అంటే భవిష్య ఫలం ఆలోచించారు, చేశారు అంటే ప్రత్యక్షఫలం తిన్నారు స్వపట్ల అయినా, సేవపట్ల అయినా ప్రత్యక్ష ఫలం లేదా సేవ యొక్క తాజా ఫలం తక్కువ తింటున్నారు. శక్తి దేనితో వస్తుంది? తాజా ఫలంతోనా? ఎండిపోయినా ఫలంతోనా? కొంతమందికి అలవాటు ఉంటుంది తిందాం అనుకుంటూ తాజాఫలాన్ని ఎండబెట్టుకుంటారు. అలాగే ఇక్కడ కూడా అంటున్నారు ఇది అయిపోతే చేస్తాం అని ఎక్కువగా ఆలోచిస్తున్నారు, ఆలోచించారు. ఆజ్ఞ లభించింది మరియు వెంటనే చేసేయాలి. మరలా ఆలోచిస్తున్నారు ఆజ్ఞ అనుసారంగానే నడిచాం కానీ ఫలితం


Created by Universal Document Converter

అంతగారాలేదని. ఎందుకు? సమయం పడితే వేళను అనుసరించే వినిపిస్తారు మరియు తయారుచేస్తారు. దీని కారణంగా వేళ మారటంతో వాయుమండలం, వృత్తి, తరంగాలు అన్నీ మారిపోతున్నాయి అందువలనే మహిమ ఉంది - వెంటనే దానం చేయటం మహాపుణ్యం. ఆజ్ఞ లభించగానే ఆ వేళలోనే ఆ ఉల్లాసంలోనే చేసేయాలి. ఇలా సేవ యొక్క తాజా ఫలం లభిస్తుంది. దీనిని స్వీకరించటం అంటే పొందటం ద్వారా శక్తిశాలి ఆత్మగా అయ్యి స్వతహాగానే తీవ్రవేగంలో నడుస్తారు. అందరూ తింటున్నారా కానీ ఏ ఫలం తింటున్నారో పరిశీలించుకోవాలి. బ్రహ్మాబాబా పిల్లలందరినీ తాజా ఫలం తిని శక్తిశాలి ఆత్మగా తయారై తీవ్రవేగం నడవాలని సంకల్పం ఇస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ సంకల్పాన్ని సదా స్మృతిలో ఉంచుకుంటూ ప్రతీ సమయం ప్రతీ కర్మ యొక్క శ్రేష్ట లేదా తాజాఫలాన్ని తింటూ ఉండండి. అప్పుడు ఏ రకమైన బలహీనత అనే వ్యాధి రాలేదు. బ్రహ్మాబాబా నవ్వుకుంటున్నారు. వర్తమాన సమయం యొక్క వినాశీ డాక్టర్స్ కూడా ఏమి సలహా ఇస్తున్నారు. అన్నీ తాజా అయినవి తినండి ఎండబెట్టుకుని ముగ్గబెట్టుకుని తినకండి. రూపం మార్చి తినకండి అని చెప్తారు కదా. బ్రహ్మాబాబా కూడా పిల్లలకు చెప్తున్నారు సమయప్రమాణంగా ఏదైతే శ్రీమతం ఏ రూపంతో లభిస్తుందో ఆ సమయంలోనే ఆ రూపంతోనే ప్రత్యక్షంలోకి తీసుకురండి అప్పుడు సదా బ్రహ్మాబాబా సమానంగా తక్షణ దాని మహా పుణ్యాత్మ అయ్యి మొదటినెంబరులోకి వస్తారు. బ్రహ్మాబాబా మరియు జగదాంబ మొదటి రాజ్యాధికారులు ఇద్దరి విశేషత చూశారు. ఆలోచించిన వెంటనే చేసేవారు. ఇవి చేసిన తర్వాత ఇది చేస్తాను అని ఆలోచించలేదు.ఇదే విశేషతలో తల్లిని అనుసరించే వారు మహా పుణ్యాత్మ అయ్యి శ్రేష్టఫలాన్ని తింటారు మరియు సదా శక్తిశాలిగా ఉంటారు. స్వప్నంలో కూడా సంకల్పమాత్రంగా అయినా కానీ బలహీనత ఉండదు. ఇలా సదా తీవ్రగతిలో నడుస్తున్నారు కానీ కొద్దిమందిలో కొద్దిమంది.బ్రహ్మాబాబా సాకార సృష్టి రచయిత, సాకార రూపంలో పాలన యొక్క పాత్ర అభినయించారు కాబట్టి సాకార రూపంలో పాత్ర అభినయించే పిల్లలంటే విశేష స్నేహం. ఎవరితో విశేష స్నేహం ఉంటుందో వారి బలహీనతే తమ బలహీనతగా భావిస్తారు. బ్రహ్మాబాబాకి పిల్లల యొక్క ఈ బలహీనతని చూసి స్నేహం వస్తుంది ఇప్పుడిప్పుడే సదా శక్తిశాలి, సదా తీవ్రపురుషార్థిగా, సదా ఎగిరేకళలో ఉండేవారిగా అయిపోవాలని. మాటిమాటికి చేసే శ్రమ నుండి విడిపోవాలి. విన్నారా బ్రహ్మాబాబా విషయాలు. బ్రహ్మాబాబా యొక్క నయనాలలో పిల్లలే నిండి ఉన్నారు. బ్రహ్మాబాబా ఏ విశేష భాష మాట్లాడతారో తెలుసా? మాటిమాటికి ఇదే అంటారు - నా పిల్లలు. నా పిల్లలు అని. శివబాబా నవ్వుకుంటున్నారు. అయ్యిందే బ్రహ్మాకు పిల్లలుగా అందువలనే మీ ఇంటి పేరు కూడా బ్రహ్మాకుమారీ, కుమారులు అంటారు కదా. శివ కుమారీ, కుమారులు అనరు కదా! వెంట కూడా బ్రహ్మాబాబాయే వస్తారు. రకరకాల పేర్లతో ఎక్కువ సమయం బ్రహ్మాబాబాయే మీ తోడుగా ఉంటారు కదా. బ్రహ్మా ముఖవంశావళి. శివబాబా అయితే తోడుగానే ఉంటారు. అయినా కానీ సాకార రూపంలో బ్రహ్మాబాబాకే పాత్ర ఉంది. మంచిది ఇంకా ఆత్మిక సంభాషణ తర్వాత చెప్తాను. సదా తక్షణమే దానం చేసే మహాపుణ్యాత్మలకు ఆలోచించటం మరియు చేయటంలో సదా తీవ్ర పురుషార్థీలకు, ప్రతీ సంకల్పం, ప్రతీ సెకను సేవాఫలం తినేవారికి. సదా శక్తిశాలిగా అయ్యి తల్లిని తండ్రిని అనుసరించే వారికి, సదా బ్రహ్మాబాబా యొక్క సంకల్పాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారికి, దేశ విదేశాలలో నలువైపులా ఉన్న సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter